# మత్తయి సువార్త

## రచయితను గూర్చి...

**మ**త్తయి అను పేరునకు దేవుని బహుమానమని అర్థము ఆనాటి కాలములో ఆ ప్రదేశములలో బహుగా వాడుకలో నున్న పేర్లలో ఇది ఒకటి. సువార్తికుడైన ఈ మత్తయి తండ్రి పేరు అల్ఫీయసు. ఇతని అసలు పేరు లేవి (మార్కు 2:14, లూకా 5:27). బహుశా అపొస్తలుడైన తరువాత మత్తయిగా మార్చుకొని ఉండవచ్చును. అతని నివాసస్థలము కపెర్నహూము. అతని వృత్తి గలలియ సముద్రము దాటుచున్న వారి దగ్గరను బెత్సయిదా కపెర్నహూముల మధ్య సముద్రపు ఒడ్డు నుండి పోవుచున్న దమస్కు రహదారిలో రవాణా అగుచున్న వస్తువుల మీద పన్నులు వసూలు చేయుట. ఒకరోజు యేసుక్రీస్తు ఆ మార్గము గుండా వెళ్లుచూ అక్కడ కూర్చొనియున్న అతనిని చూచి "నన్ను వెంబడించుము" అని చెప్పగానే అతడు లేచి సమస్తము విడిచి ఆయనను వెంబడించెను (మత్తయి 9:9). అతడు బహుశా ధనవంతుడైయుండెనేమో, యేసుక్రీస్తు అతనిని పిలిచిన దినముననే, తన పూర్వ సహచరులకు, సుంకరులును పాపులునైన స్నేహితులకు గొప్ప వీడ్కోలు విందు ఏర్పాటు చేసి ప్రభువును ఆయన శిష్యులను ఆ విందుకు ఆహ్వానించెను (లూకా 5:29). మత బోధకులు రారని వారిని పిలువలేదు. అయినను వారు పిలువబడకనే వచ్చి అక్కడ ఉండి యేసు సుంకరులతోను పాపులతోను తినుచున్నాడని ఆయనను నిందించిరి. అప్పటికే ప్రభువునొద్ద ఆరుగురు అనుచరులుండిరి. మత్తయి ఏడవ వాడు. తరువాత పన్నెండు మంది శిష్యులలో ఒకనిగా అతడు ఎన్నుకొనబడెను. శిష్యుల జాబితాలో ఇతడు మార్కు 3:18, లూకా 6:15ల ప్రకారము ఏడవవాని గాను మత్తయి 10:3, అపొ.కా. 1:13ల ప్రకారము ఎనిమిదవవాని గాను చూపబడెను. అతని పేరు పన్నెండు మంది అపొస్తలుల జాబితాలో తప్ప తరువాత మనకెప్పుడును కనబడదు. చివరిసారిగా అతని పేరు అపొ.కా. 1:13లో మనకు కనబడును కాని అతని తదుపరి జీవితము మరణమును గూర్చి ఎక్కడనూ చెప్పబడలేదు. అతడు వృత్తిరీత్యా పొందిన అనుభవము ద్వారా మనుష్యుల తత్వమును గూర్చి వ్యాపార లావాదేవీలను గూర్చి మనుష్యులనాకర్షించు విధమును గూర్చి మంచి జ్ఞానము కలిగియుండెను. యేసుక్రీస్తు మరణాంతరము అతడు బహుశా యెన్నో సంవత్సరములు బ్రతికి యుండవచ్చును, ఏలయనగా కనీసము 20 సంవత్సరముల తరువాతనే అతడు తన సువార్తను వ్రాసినట్టు మనము చూచుచున్నాము. అతడు యెరూషలేములో 15 సంవత్సరములుండిన పిదప పర్ష్యనులకును, పార్థీయులకును, మెడియా దేశస్థులకును మతబోధకునిగా వెళ్లియున్నాడను విషయము నమ్మదగినదై యున్నది. అతడు తన అంత్య దినములలో ఇతియోపియాలో చంపబడెనని కూడ కొందరు అతనిని గూర్చి వ్రాసియున్నారు.



***Matthew***

7

## సువార్తను గురించి....

ఈ సువార్త క్రొత్త నిబంధన గ్రంథములో మొదటి పుస్తకమగుట చేత ఎక్కువగా చదవబడు సువార్త. సరియైన వివరములు లేకపోయినను, ఇది మార్కు సువార్తకు తరువాత లూకా సువార్తకు ముందుగా వ్రాయబడియుండెనని చాలామంది నిర్థారించిరి. మత్తయి ఈ సువార్తను క్రీ.శ. 50 నుండి 60 మధ్య కాలములో వ్రాసినట్లుగా నమ్మబడుచున్నది. ఈ సువార్త యొక్క ముఖ్యోద్దేశ్యము నజరేయుడైన క్రీస్తు, యూదులు ఎదురు చూచుచున్న మెస్సీయా అని వారికి నమ్మకము కలుగజేయుటయే. యేసుక్రీస్తు దేవుని కుమారుడుగాను మనుష్య కుమారునిగాను దీనిలో చిత్రీకరింపబడెను. రాజవంశములో పుట్టిన దావీదు కుమారుడు. దేవుడు ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్ధానము ప్రకారము దేవుని రాజ్య స్థాపనకు మనుష్య రూపములో వచ్చిన మెస్సీయ. వారూహించి నట్లు పరలోక రాజ్యస్థాపన కొరకు ఎంతో శక్తిమంతుడై విజయోత్సాహముతో రానైయున్న మెస్సీయ కాకుండా, ఆయనకు ముందు దీనుడై మానవుల పాపముల నుండి వారిని రక్షించుటకు శ్రమ, మరణముల ఓర్చుకొను గొఱ్ఱెపిల్లగా వచ్చెనను నిజమును మొదటి శతాబ్దపు యూదులు గ్రహింపలేక ఆయనను నమ్మలేకపోయిరి.

యెషయా 51వ అధ్యాయములో ప్రజలు దేవుని మీద విశ్వాసముంచునట్లు, క్రీస్తు తన ప్రజలను రక్షించుటకు వచ్చునను సత్యము తేట తెల్లముగా విశదపరచబడియున్నది. ఈ మెస్సీయ దైవ సంకల్పము ప్రకారము ముందు తన ప్రజల విమోచనార్థము శ్రమ, మరణముల నొంది, పునరుత్థానుడైన తరువాత దేవుని రాజ్య శక్తితోను దేవుని రాజ్య మహిమతోను రానైయుండెను. దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో, భూలోక సంబంధమైన రాజ్యములన్నియు నశింపజేయబడి స్థిరమైన పరలోక రాజ్య స్థాపన జరుగునని శాశ్వతమైన నీతి, ధర్మము, శాంతి సమాధానములతో నూతన రాజ్యము స్థాపింపబడునని సూచింపబడియున్నది. యేసుక్రీస్తు అట్టి శక్తివంతమైన రాజ్యమును వారి కొరకు తేలేదు. ఆయన స్వరూపము, ఆయన సందేశము ఆనాటి ప్రజలకే కాదు, ఆయన శిష్యులకు కూడా పూర్తిగా గోచరము కాలేదు. ఆయన యూదాలోని బోధకులకన్నా కొంచెము మెరుగైన వాడిగాను, ఒక నజరేతు నివాసిగాను గుర్తింపబడెను. దయ, ప్రేమ కటాక్షములతో కూడిన మహత్కార్యములతో పరలోక రాజ్యము సమీపములో నున్నదని ఆయన వారికి బోధించెను. ఆయన చేతల ద్వారా భూలోక రాజ్యములు మనుష్యులు పాలించుచున్న దేశములు గానీ దేవుని ప్రజల నసహ్యించుకొను రోమా సామ్రాజ్యము గాని కదల్చబడలేదు. రాజ్యములను పడద్రోయక, వాటిని నశింపజేయలేకపోయిన దానిని వారెట్లు దేవుని రాజ్యస్థాపనగా ఆమోదించెదరు ? దేవుని రాజ్యము ఆత్మీయమైనదియు ఆధ్యాత్మిక మైనదియునై యున్నది. మహా గొప్ప ఆర్భాటముతోను నూతన శక్తి తోను తేజస్సు తోను మహిమ ఘనతలతో రానై యున్న పరలోక రాజ్యమునకు ముందుగా ఈ ఆత్మీయమైనదియు అధ్యాత్మికమైనదైన రాజ్యము కూడా దేవుని సంకల్పమే.

ఈ సువార్తలో 1071 వచనము 28 అధ్యాయములుగా విభజింపబడినవి.

# మత్తయి సువార్త - అనుక్రమణిక

| అధ్యా: వచ | సువార్త సందేశము |
|---|---|
| 1:1-17 | అబ్రాహాము మొదలుకొని 42 తరముల యేసుక్రీస్తు వంశావళి |
| 1:18-24 | యోసేపు మరియను విడనాడనుద్దేశించుట తిరిగి చేర్చుకొనుట |
| 1:25 | క్రీస్తు జననము - యేసు అని పేరు పెట్టబడుట |
| 2:1-8 | జ్ఞానులు యేసుని గూర్చి యెరూషలేములో వెదకుట |
| 2:9-12 | జ్ఞానులు బెత్లెహేములో యేసుని దర్శించి పూజించుట |
| 2:13-15 | దూత దర్శనము - యేసుక్రీస్తు ఐగుప్తుకు కొనిపోబడుట |
| 2:16-18 | హేరోదు రెండు సంవత్సరములలోపు చిన్న పిల్లలను వధించుట |
| 2:19-23 | హేరోదు మరణము - యేసు నజరేతను ఊరికి తిరిగి వచ్చుట |
| 3:1-6 | బాప్తిస్మమిచ్చు యోహాను - అతని ప్రకటన - జీవన విధానము |
| 3:7-12 | యోహాను పరిసయ్యులను సద్దూకయ్యులను హెచ్చరించుట |
| 3:13-17 | యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చుట - ఆకాశము తెరువబడుట |
| 4:1-11 | యేసు అరణ్యములో అపవాది (సాతాను) చేత శోధింపబడుట |
| 4:12-17 | గలిలియలో మారు మనస్సు కొరకైన బోధలు ప్రారంభించుట |
| 4:18-22 | యేసుక్రీస్తు సముద్రతీరమున మొదటి శిష్యులను పిలుచుట |
| 4:23-25 | యేసుక్రీస్తు సువార్త ప్రకటించుట - రోగులను స్వస్థపరచుట |
| 5:1, 2 | కొండ మీద నుండి జనసమూహములనుద్దేశించి ప్రసంగించుట |
| 5:3-12 | ఎవరు ధన్యతలు గలవారు ? -- ధన్యత వాక్యములు |
| 5:13-16 | ఉప్పును గూర్చి, వెలుగును గూర్చిన సాదృశ్యములు |
| 5:17-20 | ధర్మశాస్త్రమును, ప్రవక్తల వచనములను గూర్చిన ఉపదేశము |
| 5:21-26 | నరహత్య చేయరాదు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగును |
| 5:27-32 | వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు |
| 5:33-37 | మీ మాట ఔననంటే అవును, కాదంటే కాదు అని ఉండవలెను; |
| 5:38-42 | నిన్ను కుడిచెంప మీద కొట్టువానికి ఎడమచెంప కూడా త్రిప్పుము |
| 5:43-48 | మీ శత్రువులను ప్రేమించుడి. వారి కొరకు ప్రార్థన చేయుడి. |
| 6:1-4 | నీ కుడిచెయ్యి చేయు ధర్మము నీ ఎడమ చేతికి తెలియకుండవలెను |
| 6:5-8 | మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; |
| 6:9-15 | మీరీలాగు ప్రార్థన చేయుడి - ప్రార్థించు విధానము - పరలోక ప్రార్థన |
| 6:16-18 | ఉపవాసము చేయునప్పుడు వేషధారి వలె దుఃఖముఖివై యుండకుము |
| 6:19-24 | భూమి మీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు. |



***Matthew***

*8*

| | |
|---|---|
| 6:25-34 | ఏమితిందుమో ఏమి త్రాగుదుమోయని చింతించకుడి; |
| 7:1-6 | మీరు తీర్పు తీర్చు తీర్పు చొప్పుననే మీకు తీర్పు తీర్చబడును |
| 7:7-12 | అడుగుడి ఇయ్యబడును, వెదకుడి దొరకును, తట్టుడి తీయబడును |
| 7:13-14 | నాశనమునకు పోవు ద్వారము వెడల్పును విశాలమునై యున్నది. |
| 7:15-20 | అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. |
| 7:21-29 | తండ్రి చిత్త ప్రకారము చేయువాడే పరలోకమందు ప్రవేశించును. |
| 8:1-4 | కుష్టు రోగిని చెయ్యి చాపి ముట్టి స్వస్థపరచుట. |
| 8:5-13 | కపెర్నహూములో శతాధిపతి దాసుడు స్వస్థపరచబడుట. |
| 8:14-17 | జ్వరముతో పడియున్న పేతురు అత్తను స్వస్థపరచుట, అనేకులను బాగుచేయుట. |
| 8:18-22 | యేసు తన దగ్గర శిష్యులు కాబోవు వారికి పెట్టిన పరీక్షలు. |
| 8:23-27 | ఆయన గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను. |
| 8:28-34 | గదరేనీయ దేశములో దయ్యపు పట్టినవారు స్థపరచబడుట. |
| 9:1-8 | యేసు పక్షవాతముగలవానిని స్వస్థపరచుట. |
| 9:9 | సుంకపు మెట్టునొద్ద మత్తయిని నన్ను వెంబడించుమని పిలుచుట. |
| 9:10-13 | మత్తయి - యేసుకు ఆయన శిష్యులకు విందు చేయుట. |
| 9:14-17 | ఉపవాసము - ఎవడును పాత బట్టకు క్రొత్త బట్ట మాసిక వేయడు. |
| 9:20-22 | రక్తస్రావముగల స్త్రీ ఆయనపై వస్త్రము ముట్టి బాగుపడుట. |
| 9:18-26 | చనిపోయిన యాయీరు కుమార్తెను యేసు తిరిగి బ్రతికించుట. |
| 9:27-31 | యేసు ఇద్దరు గ్రుడ్డివారిని కన్నులు ముట్టి స్వస్థపరచుట. |
| 9:32-34 | దయ్యము పట్టిన మూగవాని దయ్యము వెళ్ళ గొట్టబడుట. |
| 9:35-38 | క్రీస్తు కాపరిలేక చెదరియున్నందున ప్రజలమీద కనికరపడుట,శిష్యులకు పేర్లు పెట్టుట. |
| 10:1-4 | యేసు తన పన్నెండుమంది శిష్యులకు అధికారము నిచ్చుట.(శిష్యులపేర్లు) |
| 10:5-15 | శిష్యులను ఇశ్రాయేలీయులలో నశించిన గొఱ్ఱెల యొద్దకు పంపుట. |
| 10:16-42 | శ్రమలు రానైయున్నవి. యేసు దైవభీతిని గూర్చి బోధించుట. |
| 11:1-6 | బాప్తిస్మమిచ్చు యోహాను యేసుని గూర్చి తెలిసికొనగోరుట. |
| 11:7-15 | స్త్రీలు కనినవారిలో యోహాను కంటే గొప్పవాడు పుట్టలేదు. |
| 11:16-19 | జ్ఞానము జ్ఞానమని దాని క్రియలను బట్టి తీర్పు పొందును. |
| 11:20-24 | మారుమనస్సు పొందని పట్టణముల గతి. |
| 11:25-27 | తండ్రి గాక ఎవడును కుమారుని ఎరుగడు. |
| 11:28-30 | ప్రయాసపడి భారము మోయు సమస్త జనులకు విశ్రాంతి. |
| 12:1-8 | వెన్నులు త్రుంచి తిని సాగిన తన శిష్యులను యేసు సమర్థించుట. |

| | |
|---|---|
| 12:9-13 | విశ్రాంతి దినము ఊచచెయ్యిగలవాడు బాగుపడుట. |
| 12:14-21 | పరిసయ్యులు యేసుని సంహరించుటకై ఆలోచన. |
| 12:22-32 | సాతాను శక్తివల్ల దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడను దానికి జవాబు. |
| 12:33-37 | హృదయమందు నిండియుండిన దానిని బట్టి నోరు మాట్లాడును. |
| 12:38-42 | సూచక క్రియ చేయవలెనను మనవిని యేసు నిరాకరించుట. |
| 12:43-45 | అసంపూర్తియైన దిద్దుబాటువలన అపాయము. |
| 12:46-50 | తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నిజమైన సహోదరుడు. |
| 13:1-9 | విత్తువానిని గూర్చిన ఉపమానము. |
| 13:10-17 | వినుచుండియు వినక గ్రహింపకను ఉన్నారు. |
| 13:18-23 | విత్తువానిని గూర్చిన ఉపమాన భావము. |
| 13:24-30 | గురుగులను గూర్చిన ఉపమానము. |
| 13:31-35 | ఆవగింజయు, పులిసిన పిండిని గూర్చిన ఉపమానము. |
| 13:36-43 | గురుగులను గూర్చిన ఉపమానభావము. |
| 13:44-52 | ముత్యములు, ధనములను గూర్చిన ఉపమానములు. |
| 13:53-58 | యేసు విషయములో నజరేతు ప్రజల అభ్యంతరము |
| 14:1-12 | బాప్తిస్మమిచ్చు యోహాను తల నరికించుట. |
| 14:13-21 | ఐదు వేలమందికి ఆహారము పెట్టుట. |
| 14:22-33 | యేసు నీళ్ళమీద నడచుట. |
| 14:34-36 | యేసు అనేకులను స్వస్థపరచుట. |
| 15:1-9 | ఆచారములను అతిక్రమించుచున్నాడను నిందకు యేసు జావాబిచ్చుట. |
| 15:10-20 | నోటిలోనుండి వచ్చునవి హృదయములో నుండి వచ్చును. |
| 15:21-31 | ఒక కానాను స్త్రీ కుమార్తెను, మరి అనేకులను స్వస్థపరచుట. |
| 15:32-39 | నాలుగు వేల మందికి ఆహారము పెట్టుట. |
| 16:1-4 | అద్భుత కార్యములు చేయమని అడుగగా యేసు నిరాకరించుట. |
| 16:5-12 | అల్ప విశ్వాసులైనందున శిష్యులను గద్దించుట. |
| 16:13-20 | 'యేసే క్రీస్తు' అని పేతురు ఒప్పుకొనుట. |
| 16:21-23 | యేసు తన మరణ పునరుత్థానమును గూర్చి ముందుగా తెలుపుట. |
| 16:24-28 | ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును. |
| 17:1-13 | యేసు కొండమీదికి ఏకాంతముగా పోయి రూపాంతరము పొందుట. |
| 17:14-21 | మూర్ఛ రోగియై దయ్యము పట్టిన బాలుని స్వస్థపరచుట. |
| 17:22,23 | యేసు తన మరణమును గూర్చి శిష్యులకు ముందుగా చెప్పుట. |



| | |
|---|---|
| 17:24-27 | అద్భుతముద్వారా దేవాలయపు పన్ను చెల్లించుట. |
| 18:1-6 | తన్ను తాను తగ్గించుకొనువాడే పరలోక రాజ్యములో గొప్పవాడు. |
| 18:7-10 | ఇతరుల కభ్యంతరముగా నుండ కుండ మెలకువ |
| 18:11-14 | ఈ చిన్నవారిలో నొకడైనను నశించుట మీ తండ్రి చిత్తము కాదు. |
| 18:15-20 | నా నామమందు కూడి యుండు వారి మధ్యనే నేనుండెదను. |
| 18:21-22 | తప్పిదముచేసిన యెడల ఎన్ని మారులు అతని క్షమించవలెను. |
| 18:23-35 | కృతజ్ఞతలేని దాసుని గూర్చిన ఉపమానము. |
| 19:1-2 | యేసు యూదయ ప్రవేశము - అనేకులనాయన స్వస్థపరచుట. |
| 19:3-12 | విడాకులను గూర్చిన పరిసయ్యుల ప్రశ్న. |
| 19:13-15 | యేసు చిన్నపిల్లలను ఆశీర్వదించుట. |
| 19:16-22 | జీవములో ప్రవేశింపగోరినయెడల ఆజ్ఞలను గైకొనుము. |
| 19:23-30 | ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట దుర్లభము. |
| 20:1-16 | ద్రాక్షతోటలోని పని వారిని గూర్చిన ఉపమానము. |
| 20:17-19 | యేసు తన మరణమును గూర్చి మూడవసారి ప్రవచించుట. |
| 20:20-25 | పరలోక ఘనత కొరకు ఒక తల్లి కోరిన కోరిక |
| 20:26-28 | గొప్పవాడై ఉండగోరువాడు పరిచారకుడై యుండవలెను. |
| 20:29-34 | దారిప్రక్కన కూర్చున్న ఇద్దరు గ్రుడ్డివారు చూపుపొందుట. |
| 21:1-11 | క్రీస్తు జయోత్సవములతో యెరూషలేములో ప్రవేశించుట. |
| 21:18-22 | అంజూరపు చెట్టు శపింపబడుట - ఎండిపోవుట. |
| 21:23-27 | యేసును ఆయన అధికారమును గూర్చి ప్రశ్నించుట |
| 21:28-32 | తండ్రి మాట పాటించిన కుమారుని ఉపమానము. |
| 21:33-46 | ద్రాక్షతోటను కౌలుకు తీసుకొనిన రైతుల ఉపమానము. |
| 22:1-14 | పరలోక రాజ్యము పెండ్లివిందుచేసిన రాజును పోలియున్నది. |
| 22:15-22 | కైసరువి కైసరునకు, దేవునివి దేవునికి చెల్లించుడి. |
| 22:23-33 | పునరుత్థానమందు పెండ్లి చేసికొనరు, పెండ్లి కియ్యబడరు. |
| 22:34-40 | ధర్మశాస్త్రములో అన్నిటికన్న ముఖ్యమైన ఆజ్ఞ. |
| 22:41-46 | క్రీస్తుని గూర్చి మీకేమి తోచుచున్నది? క్రీస్తు ఎవరి కుమారుడు? |
| 23:1-12 | యేసు శాస్త్రులను పరిసయ్యులను విమర్శించుట |
| 23:13-33 | వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు మోసగాళ్ళు. |
| 23:34-39 | యెరూషలేము విషయములో యేసు దుఃఖించుట. |
| 24:1-3 | యెరూషలేము దేవాలయ నాశనముగూర్చి ప్రవచించుట. |

| | |
|---|---|
| 24:3-28 | యుగాంతము - అబద్ధ ప్రవక్తలు - మనుష్య కుమారుని రాకడ. |
| 24:29-35 | యుగాంత సమయములో కనబడు సూచనలు |
| 24:36-51 | ఆ దినముగాని ఘడియగాని ఎవరికిని తెలియదు. |
| 25:1-13 | పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము. |
| 25:14-30 | సేవకులకు తలాంతులిచ్చిన మనుష్యుని ఉపమానము. |
| 25:31-46 | తీర్పు దినము - కుడివైపున గొర్రెలు ఎడమ వైపున మేకలు. |
| 26:1-5 | మాయోపాయముచేత యేసును బంధించాలని కుట్ర పన్నుట. |
| 26:6-13 | యేసుకు బేతనియలో సీమోను ఇంటిలో తైలముతో అభిషేకము. |
| 26:14-16 | యూదా ద్రోహము - యేసునప్పగించుటకు బేరము. |
| 26:17-25 | పస్కాను భుజించుటకు ప్రభువుతో చివరి రాత్రి భోజనము. |
| 26:26-30 | తన శరీరమను రొట్టెను విరిచి, పంచిపెట్టుట. |
| 26:31-35 | పేతురూ! నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవనెను. |
| 26:36-46 | ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము అని ప్రార్ధించెను. |
| 26:47-56 | కత్తులతోను, గుదియలతోను వచ్చి యేసును బంధించుట. |
| 26:57-68 | యేసును మహాసభ ముందు హాజరుపరచుట. |
| 26:69-75 | పేతురు మూడుసార్లు క్రీస్తునెరుగనని బొంకుట. |
| 27:1-2 | యేసు రోమా గవర్నరైన పిలాతు యెదుట నిలుచుట |
| 27:3-10 | యేసును అప్పగించిన యూదా ఉరివేసుకొనుట. |
| 27:11-25 | పిలాతు సమక్షములో యేసు విచారించబడుట. |
| 27:26-30 | భటులు యేసును ఆయన వస్త్రములు తీసివేసి ఎగతాళి చేయుట. |
| 27:31-34 | యేసుని సిలువవేయుటకు గొల్గొతకు తీసికొని పోవుట. |
| 27:35-44 | యేసును సిలువ వేయుట. |
| 27:45-56 | యేసు మరలా బిగ్గరగా కేకవేసి ప్రాణము విడచెను. |
| 27:57-66 | యేసును సమాధిలో నుంచుట, సమాధిని భద్రము చేయుట. |
| 28:1-10 | యేసు సమాధినుండి లేచుట. |
| 28:11-15 | ప్రధానయాజకులు భటులను అబద్ధమాడుమని కోరుట. |
| 28:16-20 | యేసు గలిలయలో శిష్యులకు కనిపించుట. |





## The Gospel According to Matthew

# మత్తయి సువార్త

*Matthew, surnamed Levi, before his conversion was a publican, or tax-gatherer under the Romans at Capernaum, He is gererally allowed to have written his Gospel before any other of the evangelists, The contents of this Gospel, and the evidence of ancient writers, show that it was written primarily for the use of the Jewish nation. The fulfilment of prophecy was regarded by the Jews as strong evidence, therefore this is especially dwelt upon by St. Matthew. Here are particularly selected such parts of our Saviour's history and discourses as were best suited to awaken the Jewish nation to a sence of their sins; to remove their erroneous expectations of an earthly kingdom; to abate their pride and self conceit; to teach them the spiritual nature and extent of the gospell and to prepare them for the admission of the Gentiles into the Church.*

## Matthew 1

*The genealogy of Jesus.(1-17)* *1* The book of the generation of
Jesus Christ, the son of David, the son of Abraham. *2* Abraham begat
Isaac; and Isaac begat Jacob; and Jacob begat Judas and his brethren;
*3* And Judas begat Phares and Zara of Thamar; and Phares begat
Esrom; and Esrom begat Aram; *4* And Aram begat Aminadab; and
Aminadab begat Naasson; and Naasson begat Salmon; *5* And Salmon
begat Booz of Rachab; and Booz begat Obed of Ruth; and Obed begat
Jesse; *6* And Jesse begat David the king; and David the king begat
Solomon of her that had been the wife of Urias; *7* And Solomon begat
Roboam; and Roboam begat Abia; and Abia begat Asa; *8* And Asa begat
Josaphat; and Josaphat begat Joram; and Joram begat Ozias; *9* And
Ozias begat Joatham; and Joatham begat Achaz; and Achaz begat
Ezekias; *10* And Ezekias begat Manasses; and Manasses begat Amon;
and Amon begat Josias; *11* And Josias begat Jechonias and his
brethren, about the time they were carried away to Babylon: *12* And
after they were brought to Babylon, Jechonias begat Salathiel; and
Salathiel begat Zorobabel; *13* And Zorobabel begat Abiud; and Abiud
begat Eliakim; and Eliakim begat Azor; *14* And Azor begat Sadoc; and
Sadoc begat Achim; and Achim begat Eliud; *15* And Eliud begat Eleazar;
and Eleazar begat Matthan; and Matthan begat Jacob; *16* And Jacob
begat Joseph the husband of Mary, of whom was born Jesus, who is
called Christ. *17* So all the generations from Abraham to David are
fourteen generations; and from David until the carrying away into
Babylon are fourteen generations; and from the carrying away into
Babylon unto Christ are fourteen generations.

# 1వ అధ్యాయము

## యేసుక్రీస్తు వంశావళి

*(లూకా 3:23–38)*

అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి 2 అబ్రాహాము ఇస్సాకును కనెను. ఇస్సాకు యాకోబును కనెను, యాకోబు యూదాను, అతని అన్నదమ్ములను కనెను. 3 యూదా తామారు నందు పెరెసును, జెరహును కనెను, పెరెసు ఎస్రోమును కనెను; 4 ఎస్రోము అరామును కనెను, అరాము అమ్మి నాదాబును కనెను, అమ్మినాదాబు నయస్సోనును కనెను. 5 నయస్సోను శల్మానును కనెను, శల్మాను రాహాబు నందు బోయజును కనెను, బోయజు రూతు నందు ఓబేదును కనెను, ఓబేదు యెష్షయిని కనెను, 6 యెష్షయి రాజైన దావీదును కనెను. ఊరియా భార్యగా నుండిన ఆమె యందు దావీదు సొలొమోనును కనెను. 7 సొలొమోను రెహబామును కనెను, రెహబాము అబీయాను కనెను, అబీయా ఆసాను కనెను. 8 ఆసా యెహోషాపాతును కనెను. యెహోషాపాతు యెహోరామును కనెను, యెహోరాము ఉజ్జియాను కనెను. 9 ఉజ్జియా యోతామును కనెను, యోతాము ఆహాజును కనెను. ఆహాజు హిజ్కియాను కనెను 10 హిజ్కియా మనష్షేను కనెను, మనష్షే ఆమోనును కనెను, ఆమోను యోషియాను కనెను; 11 యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలములో యోషియా యెకొన్యాను అతని సహోదరులను కనెను. 12 బబులోనుకు కొనిపోబడిన తరువాత యెకొన్యా షయల్తీయేలును కనెను, షయల్తీయేలు జెరుబ్బాబెలును కనెను, 13 జెరుబ్బాబెలు అబీహూదును కనెను, అబీహూదు ఎల్యాకీమును కనెను, ఎల్యాకీము ఆజోరును కనెను, 14 ఆజోరు సాదోకును కనెను. సాదోకు ఆకీమును కనెను ఆకీము ఎలీహూదును కనెను. 15 ఎలీహూదు ఎలియాజరును కనెను, ఎలియాజరు మత్తానును కనెను, మత్తాను యాకోబును కనెను. 16 యాకోబు మరియ భర్తయైన యోసేపును కనెను, ఆమెయందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను. 17 ఇట్లు అబ్రాహాము మొదలుకొని దావీదు వరకు తరములన్నియు పదునాలుగు తరములు. దావీదు మొదలుకొని యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలమువరకు పదునాలుగు తరములు; బబులోనుకు కొనిపోబడినది మొదలుకొని క్రీస్తు వరకు పదునాలుగు తరములు.

*Concerning this genealogy of our Saviour, observe the chief intention. It is not a needless genealogy. It is not a vain-glorious one, as those of great men often are. It proves that our Lord Jesus is of the nation and family out of which the Messiah was to arise. The promise of the blessing was made to Abraham and his seed; of the dominion, to David and his seed. It was promised to Abraham that Christ should descend from him, Ge 12:3; 22:18; and to David that he should descend from him, 2Sa 7:12; Ps 89:3, &c.; 132:11; and, therefore, unless Jesus is a son of David, and a son of Abraham, he is not the Messiah.*

*Angel appears to Joseph. (18-25)18* Now the birth of Jesus Christ was on this wise: When as his mother Mary was espoused to Joseph, before they came together, she was found with child of the Holy Ghost.







*19* Then Joseph her husband, being a just man, and not willing to make her a publick example, was minded to put her away privily. *20* But while he thought on these things, behold, the angel of the Lord appeared unto him in a dream, saying, Joseph, thou son of David, fear not to take unto thee Mary thy wife: for that which is conceived in her is of the Holy Ghost. *21* And she shall bring forth a son, and thou shalt call his name JESUS: for he shall save his people from their sins. *22* Now all this was done, that it might be fulfilled which was spoken of the Lord by the prophet, saying, *23* Behold, a virgin shall be with child, and shall bring forth a son, and they shall call his name Emmanuel, which being interpreted is, God with us. *24* Then Joseph being raised from sleep did as the angel of the Lord had bidden him, and took unto him his wife: *25* And knew her not till she had brought forth her firstborn son: and he called his name JESUS.

## యేసుక్రీస్తు జననము

*(లూకా 2:1–7)*

18 యేసుక్రీస్తు జననవిధ మెట్లనగా– ఆయన తల్లి అయిన మరియ యోసేపుకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా నుండెను. 19 ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడైయుండి ఆమెను అవమానపర్చనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ నుద్దేశించెను. 20 అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై– “దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించినది. 21 ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు (రక్షకుడు) అను పేరు పెట్టుదువనెను. 22 “ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కనును; ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టును” (యెషయా 7:14) 23 అని ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదియంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము. 24 యోసేపు నిద్ర మేల్కొని ప్రభువుదూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారము చేసి, తన భార్యను చేర్చుకొని 25 ఆమె కుమారుని కనువరకు ఆమెను ఎరుగకుండెను; అతడు ఆ కుమారునికి యేసు అను పేరు పెట్టెను.

*The mystery of Christ’s becoming man is to be adored, not curiously inquired into. It was so ordered that Christ should partake of our nature, yet that he should be pure from the defilement of original sin, which has been communicated to all the race of Adam. Observe, it is the thoughtful, not the unthinking, whom God will guide. God’s time to come with instruction to his people, is when they are at a loss. Divine comforts most delight the soul when under the pressure of perplexed thoughts. Joseph is told that Mary should bring forth the Saviour of the world. He was to call his name Jesus, a Saviour. Jesus is the same name with Joshua. And the reason of that name is clear, for those whom Christ saves, he saves from their sins; from the guilt of sin by the merit of his death, and from the power of sin by the Spirit of his grace. In saving*

*them from sin, he saves them from wrath and the curse, and all misery, here and hereafter. Christ came to save his people, not in their sins, but from their sins; and so to redeem them from among men, to himself, who is separate from sinners. Joseph did as the angel of the Lord had bidden him, speedily, without delay, and cheerfully, without dispute.*

## Matthew 2

*The wise men's search after Christ. (1-8)1* Now when Jesus was
born in Bethlehem of Judaea in the days of Herod the king, behold,
there came wise men from the east to Jerusalem, *2* Saying, Where is
he that is born King of the Jews? for we have seen his star in the east,
and are come to worship him. *3* When Herod the king had heard these
things, he was troubled, and all Jerusalem with him. *4* And when he
had gathered all the chief priests and scribes of the people together,
he demanded of them where Christ should be born. *5* And they said
unto him, In Bethlehem of Judaea: for thus it is written by the prophet,
*6* And thou Bethlehem, in the land of Juda, art not the least among
the princes of Juda: for out of thee shall come a Governor, that shall
rule my people Israel. *7* Then Herod, when he had privily called the
wise men, enquired of them diligently what time the star appeared.
*8* And he sent them to Bethlehem, and said, Go and search diligently
for the young child; and when ye have found him, bring me word
again, that I may come and worship him also.

## 2వ అధ్యాయము

### జ్ఞానులు యేసుని దర్శించుట

రాజైన హేరోదు దినములయందు యూదా దేశపు బేత్లెహేములో యేసు పుట్టిన
పిమ్మట, తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి- 2 యూదుల రాజుగా
పుట్టినవాడెక్కడనున్నాడు ? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రమును చూచి ఆయనను
పూజింపవచ్చితిమని చెప్పిరి. 3 హేరోదురాజు ఈ సంగతి విన్నప్పుడు అతడును అతనితో
కూడా యెరూషలేము వారందరును కలవరపడిరి. 4 కాబట్టి రాజు ప్రధాన యాజకులను
ప్రజలలో నుండు శాస్త్రులను అందరిని సమకూర్చి – క్రీస్తు ఎక్కడ పుట్టునని వారినడిగెను.
5 అందుకు వారు – యూదయ బేత్లెహేములోనే, ఏలయనగా యూదయ దేశపు "బేత్లెహేము
ఎఫ్రాతా, యూదా వారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను, నా కొరకు,
ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును" (మీకా 5:2) అని ప్రవక్త ద్వారా
వ్రాయబడియున్నది అనిరి. 6 అంతట హేరోదు ఆ జ్ఞానులను రహస్యముగా పిలిపించి,
7 ఆ నక్షత్రము కనబడిన కాలము వారిచేత పరిష్కారముగా తెలిసికొని – 8 మీరు వెళ్ళి ఆ
శిశువు విషయమై జాగ్రత్తగా విచారించి తెలిసికొనగానే, నేనును వచ్చి, ఆయనను
పూజించునట్లు నాకు వర్తమానము తెండని చెప్పి వారిని బేత్లెహేమునకు పంపెను.

*Though Herod was very old, and never had shown affection for his family, and was not himself likely to live till a new-born infant had grown up to manhood, he began to*







*be troubled with the dread of a rival. He understood not the spiritual nature of the Messiah's kingdom. Let us beware of a dead faith. A man may be persuaded of many truths, and yet may hate them, because they interfere with his ambition, or sinful indulgences. Such a belief will make him uneasy, and the more resolved to oppose the truth and the cause of God; and he may be foolish enough to hope for success therein.*

*The wise men worship Jesus. (9-12)9* When they had heard the
king, they departed; and, lo, the star, which they saw in the east, went
before them, till it came and stood over where the young child was.
*10* When they saw the star, they rejoiced with exceeding great joy.
*11* And when they were come into the house, they saw the young child
with Mary his mother, and fell down, and worshipped him: and when
they had opened their treasures, they presented unto him gifts; gold,
and frankincense, and myrrh. *12* And being warned of God in a dream
that they should not return to Herod, they departed into their own
country another way.

9 వారు రాజు మాట విని బయలుదేరి పోవుచుండగా, ఇదిగో తూర్పు దేశమున
వారు చూసిన నక్షత్రము ఆ శిశువు ఉన్న చోటికి మీదుగా వచ్చి నిలుచువరకు వారికి
ముందుగా నడిచెను. 10 వారు ఆ నక్షత్రమును చూచి అత్యానందభరితులై ఇంటిలోనికి
వచ్చి, 11 తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ
పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి.
12 తరువాత హేరోదు వద్దకు వెళ్ళవద్దని స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవారై వారు
మరియొక మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్ళిరి.

*What joy these wise men felt upon this sight of the star, none know so well as those who, after a long and melancholy night of temptation and desertion, under the power of a spirit of bondage, at length receive the Spirit of adoption, witnessing with their spirits that they are the children of God.. The gifts the wise men presented were gold, frankincense, and myrrh. Providence sent these as a seasonable relief to Joseph and Mary in their present poor condition. Thus our heavenly Father, who knows what his children need, uses some as stewards to supply the wants of others, and can provide for them, even from the ends of the earth.*

*Jesus carried into Egypt(13-15) 13* And when they were departed,
behold, the angel of the Lord appeareth to Joseph in a dream, saying,
Arise, and take the young child and his mother, and flee into Egypt,
and be thou there until I bring thee word: for Herod will seek the
young child to destroy him. *14* When he arose, he took the young
child and his mother by night, and departed into Egypt: *15* And was
there until the death of Herod: that it might be fulfilled which was
spoken of the Lord by the prophet, saying, Out of Egypt have I called
my son.

### యేసుక్రీస్తు ఐగుప్తుకు కొనిపోబడుట

13 వారు వెళ్ళిన తరువాత ప్రభువు దూత స్వప్నమందు యోసేపునకు ప్రత్యక్షమై –
"హేరోదు ఆ శిశువును సంహరింపవలెనని ఆయనను వెదకబోవుచున్నాడు గనుక నీవు లేచి

ఆ శిశువును ఆయన తల్లిని వెంట బెట్టుకొని ఐగుప్తునకు పారిపోయి, నేను నీతో తెలియజెప్పు వరకు అక్కడనే యుండుము" అని అతనితో చెప్పెను. 14 అప్పుడతడు లేచి, రాత్రివేళ శిశువును తల్లిని తోడుకొని 15 "నా కుమారుని ఐగుప్తు దేశములో నుండి పిలిచితిని" (హోషేయ 11:1) అని ప్రవక్త ద్వారా ప్రభువు సెలవిచ్చిన మాట నెరవేర్చబడునట్లు హేరోదు మరణము వరకు అక్కడ ఉండెను.

*Egypt had been a house of bondage to Israel, and particularly cruel to the infants of Israel; yet it is to be a place of refuge to the holy Child Jesus. God, when he pleases, can make the worst of places serve the best of purposes. This was a trial of the faith of Joseph and Mary. But their faith, being tried, was found firm. If we and our infants are at any time in trouble, let us remember the straits in which Christ was when an infant.*

*Herod causes the infants of Bethlehem to be massacred. (16-18)16* Then Herod, when he saw that he was mocked of the wise men, was exceeding wroth, and sent forth, and slew all the children that were in Bethlehem, and in all the coasts thereof, from two years old and under, according to the time which he had diligently enquired of the wise men. *17* Then was fulfilled that which was spoken by Jeremy the prophet, saying, *18* In Rama was there a voice heard, lamentation, and weeping, and great mourning, Rachel weeping for her children, and would not be comforted, because they are not.

### హేరోదు చిన్న పిల్లలను వధించుట

16 ఆ జ్ఞానులు తనను అపహసించిరని హేరోదు గ్రహించి బహుఆగ్రహము తెచ్చుకొని, తాను జ్ఞానుల వలన వివరముగా తెలిసికొనిన కాలమును బట్టి, బేత్లెహేములోను దాని సకల ప్రాంతములలోను, రెండు సంవత్సరములు మొదలుకొని తక్కువ వయస్సుగల మగపిల్లల నందరిని వధించెను. 17 అందువలన –

"రామాలో అంగలార్పును, మహారోదన ధ్వనియు వినబడుచున్నవి:

18 రాహేలు తన పిల్లలను గూర్చి ఏడ్చుచున్నది. ఆమె పిల్లలు లేక పోయినందున

ఆమె వారిని గూర్చి ఓదార్పు పొందనొల్లకున్నది" (యిర్మీయా 31:15)

అని ప్రవక్తయైన యిర్మీయా ద్వారా చెప్పబడిన వాక్యము నెరవేరెను.

*Herod killed all the male children, not only in Bethlehem, but in all the villages of that city. Unbridled wrath, armed with an unlawful power, often carries men to absurd cruelties. It was no unrighteous thing with God to permit this; every life is forfeited to his justice as soon as it begins. The diseases and deaths of little children are proofs of original sin. But the murder of these infants was their martyrdom. How early did persecution against Christ and his kingdom begin! Herod now thought that he had baffled the Old Testament prophecies, and the efforts of the wise men in finding Christ; but whatever crafty, cruel devices are in men's hearts, the counsel of the Lord shall stand.*







*Death of Herod, Jesus brought to Nazareth. (19-23)19* But when Herod was dead, behold, an angel of the Lord appeareth in a dream to Joseph in Egypt, *20* Saying, Arise, and take the young child and his mother, and go into the land of Israel: for they are dead which sought the young child's life. *21* And he arose, and took the young child and his mother, and came into the land of Israel. *22* But when he heard that Archelaus did reign in Judaea in the room of his father Herod, he was afraid to go thither: notwithstanding, being warned of God in a dream, he turned aside into the parts of Galilee: *23* And he came and dwelt in a city called Nazareth: that it might be fulfilled which was spoken by the prophets, He shall be called a Nazarene.

### నజరేతుకు తిరిగివచ్చుట

19 హేరోదు చనిపోయిన తరువాత, ప్రభువు దూత ఐగుప్తులో యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమై– 20 నీవు లేచి శిశువును తల్లిని తోడుకొని ఇశ్రాయేలు దేశమునకు వెళ్ళుము; 21 శిశువు ప్రాణము తీయచూచుచుండినవారు చనిపోయిరి అని చెప్పెను. అప్పుడతడు లేచి, శిశువును తల్లిని తోడుకొని ఇశ్రాయేలు దేశమునకు వచ్చెను. 22 అయితే ఆర్కెలాయు తన తండ్రియైన హేరోదునకు ప్రతిగా యూదయ దేశము ఏలు చున్నాడని విని, 23 అక్కడికి వెళ్ళ వెరచి, స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవాడై గలిలయ ప్రాంతములకు వెళ్ళి, నజరేతను ఊరికి వచ్చి అక్కడ నివాసముండెను. ఆయన నజరేయుడు అనబడునని ప్రవక్తలు చెప్పిన మాట నెరవేరునట్లు అలాగు జరిగెను.

*Egypt may serve to sojourn in, or take shelter in, for awhile, but not to abide in. Chris(((t was sent to the lost sheep of the house of Israel, to them he must return. Nazareth was a place held in bad esteem, and Christ was crucified with this accusation, Jesus the Nazarene. Wherever Providence allots the bounds of our habitation, we must expect to share the reproach of Christ; yet we may glory in being called by his name, sure that if we suffer with him, we shall also be glorified with him.*

## Matthew 3

*John the Baptist, His preaching, manner of life, and baptism. (1-6)1* In those days came John the Baptist, preaching in the wilderness of Judaea, *2* And saying, Repent ye: for the kingdom of heaven is at hand. *3* For this is he that was spoken of by the prophet Esaias, saying, The voice of one crying in the wilderness, Prepare ye the way of the Lord, make his paths straight. *4* And the same John had his raiment of camel's hair, and a leathern girdle about his loins; and his meat was locusts and wild honey. *5* Then went out to him Jerusalem, and all Judaea, and all the region round about Jordan, *6* And were baptized of him in Jordan, confessing their sins.

# 3వ అధ్యాయము

## బాప్తిస్మ మిచ్చు యోహాను ప్రకటన - జీవన విధానము - బాప్తిస్మము

*(మార్కు 1:1-8, లూకా 3:1-9, 15-17, యోహాను 1:19-28)*

ఆ దినములలో బాప్తిస్మమునిచ్చు యోహాను వచ్చి-పరలోక రాజ్యము సమీపించి
యున్నది, 2 మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను.
3 "ఆలకించుడి, అడవిలో నొకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా - అరణ్యములో యెహోవాకు
మార్గము సిద్ధము చేయుడి. ఎడారిలో మా దేవుని రాజమార్గము సిద్ధపరచుడి" (యెషయా
40:3) అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే. 4 ఈ యోహాను ఒంటె
రోమముల వస్త్రములను, మొలచుట్టు తోలుదట్టియును ధరించుకొనువాడు; మిడతలును
అడవి తేనెయు అతనికి ఆహారము. 5 ఆ సమయమున యెరూషలేము వారును యూదయ
వారందరును యోర్దాను నదీ ప్రాంతముల వారందరును, అతని యొద్దకు వచ్చి 6 తమ
పాపములను ఒప్పుకొనుచు యోర్దాను నదిలో అతనిచేత బాప్తిస్మము పొందుచుండిరి.

*After Malachi there was no prophet until John the Baptist came. He appeared first in the wilderness of Judea. This was not an uninhabited desert, but a part of the country not thickly peopled, nor much enclosed. No place is so remote as to shut us out from the visits of Divine grace. The doctrine he preached was repentance; "Repent ye." The word here used, implies a total alteration in the mind, a change in the judgment, disposition, and affections, another and a better bias of the soul. It is a great encouragement to us to repent; repent, for your sins shall be pardoned upon your repentance The way of sin and Satan is a crooked way; but to prepare a way for Christ, the paths must be made straight, hebrews 12:13 . The benefits of the kingdom of heaven, now at hand, were thereupon sealed to them by baptism. John washed them with water, in token that God would cleanse them from all their iniquities, thereby intimating, that by nature and practice all were polluted, and could not be admitted among the people of God, unless washed from their sins in the fountain Christ was to open, zechariah 13:1 .*

*John reproves the Pharisees and Sadducees.(7-12) 7* But when
he saw many of the Pharisees and Sadducees come to his baptism, he
said unto them, O generation of vipers, who hath warned you to flee
from the wrath to come? *8* Bring forth therefore fruits meet for
repentance: *9* And think not to say within yourselves, We have Abraham
to our father: for I say unto you, that God is able of these stones to
raise up children unto Abraham. *10* And now also the axe is laid unto
the root of the trees: therefore every tree which bringeth not forth good
fruit is hewn down, and cast into the fire. *11* I indeed baptize you with
water unto repentance: but he that cometh after me is mightier than I,
whose shoes I am not worthy to bear: he shall baptize you with the
Holy Ghost, and with fire: *12* Whose fan is in his hand, and he will
throughly purge his floor, and gather his wheat into the garner; but he
will burn up the chaff with unquenchable fire.







## యోహాను పరిసయ్యులను సద్దూకయ్యులను హెచ్చరించుట

7 అతడు పరిసయ్యులలోను, సద్దుకయ్యులలోను అనేకులు బాప్తిస్మము పొంద వచ్చుట
చూచి - "సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు?
మారుమనస్సుకు తగిన ఫలములను ఫలించుడి. 8 అబ్రాహాము మాకు తండ్రి అని మీలో
మీరు చెప్పుకొన తలంచవద్దు. 9 దేవుడు ఈ రాళ్ళ వలన అబ్రాహామునకు పిల్లలను
పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను. 10 ఇప్పుడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడి యున్నది
గనుక మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును.
11 మారుమనస్సు నిమిత్తము నేను నీళ్ళలో (నీళ్ళతో) మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే
నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటే శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను
పాత్రుడను కాను. ఆయన పరిశుద్ధాత్మలోను (పరిశుద్ధాత్మ తోను) అగ్నితోను మీకు బాప్తిస్మ
మిచ్చును. 12 ఆయన చేట ఆయన చేతిలో ఉన్నది, ఆయన తన కళ్ళమును బాగుగా
శుభ్రము చేసి గోధుమలను కొట్టులో పోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయును" అని
వారితో చెప్పెను.

*The Pharisees laid their chief stress on outward observances, neglecting the weightier matters of the moral law, and the spiritual meaning of their legal ceremonies. Others of them were detestable hypocrites, making their pretences to holiness a cloak for iniquity. The Sadducees ran into the opposite extreme, denying the existence of spirits, and a future state. They were the scornful infidels of that time and country. There is a wrath to come. It is the great concern of every one to flee from that wrath. God, who delights not in our ruin, has warned us; he warns by the written word, by ministers, by conscience.. Here is a word of caution, not to trust in outward privileges. There is a great deal which carnal hearts are apt to say within themselves, to put aside the convincing, commanding power of the word of God. Multitudes, by resting in the honours and mere advantages of their being members of an outward church, come short of heaven. Here is a word of terror to the careless and secure. Our corrupt hearts cannot be made to produce good fruit, unless the regenerating Spirit of Christ graft the good word of God upon them. And every tree, however high in gifts and honours, however green in outward professions and performances, if it bring not forth good fruit, the fruits meet for repentance, is hewn down and cast into the fire of God's wrath, the fittest place for barren trees: what else are they good for? If not fit for fruit, they are fit for fuel. John shows the design and intention of Christ's appearing, which they were now speedily to expect.. The purifying and cleansing power of the Holy Spirit alone can produce that purity of heart, and those holy affections, which accompany salvation. It is Christ who baptizes with the Holy Ghost. This he did in the extraordinary gifts of the Spirit sent upon the apostles, acts 2:4 . This he does in the graces and comforts of the Spirit, given to those that ask him, Lu 11:13; Joh 7:38,39\|; see acts 11:16 . Observe here, the outward church is Christ's floor, isaiah 21:10 . True believers are as wheat, substantial, useful, and valuable; hypocrites are as chaff, light and empty, useless and worthless, carried about with every wind; these are mixed, good and bad, in the same outward communion. There is a day coming when the wheat and chaff shall be separated.*

*The baptism of Jesus. (13-17) 13* Then cometh Jesus from Galilee to
Jordan unto John, to be baptized of him. *14* But John forbad him,

saying, I have need to be baptized of thee, and comest thou to me? *15* And Jesus answering said unto him, Suffer it to be so now: for thus it becometh us to fulfil all righteousness. Then he suffered him. *16* And Jesus, when he was baptized, went up straightway out of the water: and, lo, the heavens were opened unto him, and he saw the Spirit of God descending like a dove, and lighting upon him: *17* And lo a voice from heaven, saying, This is my beloved Son, in whom I am well pleased.

### యేసుకు బాప్తిస్మమిచ్చుట

*(మార్కు 1:9–11, లూకా 3:21–22)*

13 ఆ సమయమున యోహాను చేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయ నుండి యొర్దాను దగ్గరనున్న అతని యొద్దకు వచ్చెను. 14 అందుకు యోహాను – నేను నీచేత బాప్తిస్మము పొంద వలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింపజూచెను గాని, 15 యేసు – ఇప్పటికి కానిమ్ము, నీతియావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నది అని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను. 16 యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఆ సమయమున ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట ఆయన చూచెను. 17 మరియు– "ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈయనయందు నేను ఆనందించుచున్నాను" అని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను.

*Christ does not deny that John had need to be baptized of him, yet declares he will now be baptized of John. Christ is now in a state of humiliation. Our Lord Jesus looked upon it as well becoming him to fulfil all righteousness, to own every Divine institution, and to show his readiness to comply with all God's righteous precepts. In and through Christ, the heavens are opened to the children of men. At Christ's baptism there was a manifestation of the three Persons in the sacred Trinity. The Father confirming the Son to be Mediator; the Son solemnly entering upon the work; the Holy Spirit descending on him, to be through his mediation communicated to his people.*

## Matthew 4

*The temptation of Christ. (1-11) 1* Then was Jesus led up of the Spirit into the wilderness to be tempted of the devil. *2* And when he had fasted forty days and forty nights, he was afterward an hungred. *3* And when the tempter came to him, he said, If thou be the Son of God, command that these stones be made bread. *4* But he answered and said, It is written, Man shall not live by bread alone, but by every word that proceedeth out of the mouth of God. *5* Then the devil taketh him up into the holy city, and setteth him on a pinnacle of the temple, *6* And saith unto him, If thou be the Son of God, cast thyself down: for it is written, He shall give his angels charge concerning thee: and in their hands they shall bear thee up, lest at any time thou dash thy foot against a stone. *7* Jesus said unto him, It is written again, Thou shalt





మత్తయి సువార్త 4వ అధ్యాయము

not tempt the Lord thy God. *8* Again, the devil taketh him up into an exceeding high mountain, and sheweth him all the kingdoms of the world, and the glory of them; *9* And saith unto him, All these things will I give thee, if thou wilt fall down and worship me. *10* Then saith Jesus unto him, Get thee hence, Satan: for it is written, Thou shalt worship the Lord thy God, and him only shalt thou serve. *11* Then the devil leaveth him, and, behold, angels came and ministered unto him.

## 4వ అధ్యాయము

### యేసు అరణ్యములో శోధింపబడుట

*(మార్కు 1:12–13; లూకా 4:1–13)*

అప్పుడు యేసు అపవాది (సాతాను) చేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను. 2 నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా 3 ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి – "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుము" అనెను. 4 అందుకాయన – "మనుష్యుడు రొట్టె వలననను మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును" (ద్వితీయోపదేశ 8:3) అని వ్రాయబడి యున్నదనెను. 5 అంతట అపవాది (సాతాను) పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసుకొని పోయి దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి 6 – నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము. "ఆయన నిన్ను గూర్చి తన దూతల కాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండా వారు నిన్ను చేతులతో ఎత్తుకొందురు" (కీర్తన 91:11–12) అని వ్రాయబడి యున్నదని ఆయనతో చెప్పెను. 7 అందుకు యేసు "ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదు అని (ద్వితీయోపదేశ 6:16) మరియొక చోట వ్రాయబడి యున్నది" అని వానితో చెప్పెను. 8 మరల అపవాది మిక్కిలి ఎత్తైన యొక కొండ మీదికి ఆయనను తోడుకొని పోయి, ఈ లోక రాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి– 9 "నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసినయెడల వీటన్నటిని నీకిచ్చెదను" అని ఆయనతో చెప్పగా, 10 యేసు వానితో–"సాతానా, పొమ్ము– ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను" (ద్వితీయోపదేశ 6:13) అని వ్రాయబడియున్నది" అనెను. 11 అంతట అపవాది ఆయనను విడిచిపోగా, దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.

*In the temptation of Christ it appears that our enemy is subtle, spiteful, and very daring; but he can be resisted. He tempted him to despair of his Father's goodness, and to distrust his Father's care concerning him. Christ answered all the temptations of Satan with "It is written;" to set us an example, he appealed to what was written in the Scriptures. This method we must take, when at any time we are tempted to sin.*

*The opening of Christ's ministry in Galilee. (12-17) 12* Now when Jesus had heard that John was cast into prison, he departed into Galilee; *13* And leaving Nazareth, he came and dwelt in Capernaum, which is upon the sea coast, in the borders of Zabulon and Nephthalim: *14* That it might be fulfilled which was spoken by Esaias the prophet,

saying, *15* The land of Zabulon, and the land of Nephthalim, by the way of the sea, beyond Jordan, Galilee of the Gentiles; *16* The people which sat in darkness saw great light; and to them which sat in the region and shadow of death light is sprung up. *17* From that time Jesus began to preach, and to say, Repent: for the kingdom of heaven is at hand.

## గలిలయలో యేసు బోధలు ప్రారంభించుట

*(మార్కు 1:14-15; లూకా 4:14-15)*

12 యోహాను చెరపట్టబడెనని యేసు విని గలిలయకు తిరిగి వెళ్ళి, 13 నజరేతు విడిచి జెబూలూను నఫ్తాలి యను దేశముల ప్రాంతములలో సముద్రతీరమందలి కపెర్నహూమునకు వచ్చి నివాసముండెను. 14 "జెబూలోను దేశమును నఫ్తాలి దేశమును యొర్దానుకు ఆవలనున్న సముద్ర తీరమున అన్యజనులు నివసించు గలిలయయు చీకటిలో కూర్చుండియున్న ప్రజలును గొప్ప వెలుగును చూచిరి. 15 మరణ ప్రదేశములోను మరణచ్ఛాయలోను కూర్చున్నవారికి వెలుగు ఉదయించెను" (యెషయా 9:12). 16 అని ప్రవక్తయైన యెషయా ద్వారా పలుకబడినది నెరవేరునట్లు ఈలాగు జరిగెను. 17 అప్పటి నుండి యేసు – "పరలోక రాజ్యము సమీపించి యున్నది గనుక మారుమనస్సు పొందుడి" అని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను.

*Those who arewithout Christ, are in the dark. They were sitting in this condition, a contented posture; they chose it rather than light; they were willingly ignorant. When the gospel comes, light comes; when it comes to any place, when it comes to any soul, it makes day there. Light discovers and directs; so does the gospel. The doctrine of repentance is right gospel doctrine. Not only the austere John Baptist, but the gracious Jesus, preached repentance.*

*Call of Simon and others. (18-22) 18* And Jesus, walking by the sea of Galilee, saw two brethren, Simon called Peter, and Andrew his brother, casting a net into the sea: for they were fishers. *19* And he saith unto them, Follow me, and I will make you fishers of men. *20* And they straightway left their nets, and followed him. *21* And going on from thence, he saw other two brethren, James the son of Zebedee, and John his brother, in a ship with Zebedee their father, mending their nets; and he called them. *22* And they immediately left the ship and their father, and followed him.

## మొదటి శిష్యులను పిలుచుట

*(మార్కు 1:16-20; లూకా 5:1-11)*

18 యేసు గలిలయ సముద్ర తీరమున నడచుచుండగా–పేతురనబడిన సీమోను, అతని సహోదరుడైన అంద్రెయ అను ఇద్దరు సహోదరులు సముద్రములో వలవేయుట చూచెను; వారు జాలరులు. 19 ఆయన – "నా వెంబడి రండి, 20 నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతును" అని వారితో చెప్పెను. వెంటనే వారు తమ వలలను విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి. 21 ఆయన అక్కడ నుండి వెళ్ళి జెబెదయి



***Matthew***

***16***



కుమారుడైన యాకోబు అతని సహోదరుడైన యోహాను అను మరిఇద్దరు సహోదరులు తమ తండ్రియైన జెబెదయి యొద్ద దోనెలో తమ వలలు బాగు చేసుకొను చుండగా చూచి వారిని పిలిచెను. 22 వెంటనే వారు తమ దోనెను తమ తండ్రిని విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి.

*When Christ began to preach, he began to gather disciples, who should be hearers, and afterwards preachers of his doctrine, who should be witnesses of his miracles, and afterwards testify concerning them. He went not to Herod's court, not to Jerusalem, among the chief priests and the elders, but to the sea of Galilee, among the fishermen.*

*Jesus teaches and works miracles.(23-25) 23* And Jesus went about all Galilee, teaching in their synagogues, and preaching the gospel of the kingdom, and healing all manner of sickness and all manner of disease among the people. *24* And his fame went throughout all Syria: and they brought unto him all sick people that were taken with divers diseases and torments, and those which were possessed with devils, and those which were lunatick, and those that had the palsy; and he healed them. *25* And there followed him great multitudes of people from Galilee, and from Decapolis, and from Jerusalem, and from Judaea, and from beyond Jordan

## సువార్త ప్రకటించుట – రోగులను స్వస్థపరచుట

*(మార్కు 1:35-39, లూకా 4:42-44)*

23 యేసువారి సమాజ మందిరములలో బోధించుచు దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు గలిలియ యందంతట సంచరించెను. 24 ఆయన కీర్తి సిరియా దేశమంతట వ్యాపించెను. నానా విధములైన రోగములచేతను వేదనల చేతను పీడింపబడిన వ్యాధిగ్రస్తులందరిని, దయ్యము పట్టినవారిని, చాంద్రరోగులను, పక్షవాయువు గలవారిని వారిని ఆయన యొద్దకు తీసికొని రాగా ఆయన వారిని స్వస్థపరచెను. 25 గలిలయ, దెకపొలి, యెరూషలేము, యూదయ అను ప్రదేశముల నుండియు, యొర్దానునకు అవతలి నుండియు బహుజన సమూహములు ఆయనను వెంబడించెను.

